క్లుప్తంగా

సీఎస్‌ను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్



సీఎస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ఆమనగల్లు: ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు గురువారం నగరంలోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫుడ్ కమిషన్ ప్రగతి గురించి వివరించారు. సీఎస్‌ను కలిసి వారిలో గోలితో పాటు సభ్యులు ఆనంద్, గోవర్ధన్, జ్యోతి ఉన్నారు.

రేషన్ కార్డుల అందజేత



రేషన్‌కార్డు అందజేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్ అన్నారు. గురువారం యూత్ మండల అధ్యక్షుడు బోసురవి ఆధ్వర్యంలో పలువురు అర్హులకు ఆయన రేషన్ కార్డులు అందజేశారు. అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దని, నూతన కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్‌బాబా, పట్టణ అధ్యక్షుడు భానుకిరణ్, నాయకులు శ్రీకాంత్, రమేశ్, రామకృష్ణ, సందీప్, శివ, మహేశ్, నర్సింహ, శ్రీను తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



చిన్నారులకు బెల్టులు పంపిణీ చేస్తున్న దాత

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం మాజీ సర్పంచ్ మాడ్గుల పెంటమ్మ టై, బెల్టులు పంపిణీ చేశారు. ఇకమీదట చిన్నారులకు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహేందర్, నాయకులు యాదయ్య, శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సార్.. 'మా సమస్యలు పరిష్కరించండి'



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ బాల శంకర్

మంచాల: సార్ మా సమస్యలు పరిష్కరించండి అని ఆరుట్ల ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఎంపీడీఓ బాలశంకర్‌ను కోరారు. గురువారం ఎంపీడీఓ వసతిగృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు తాగు నీటి సమస్య ఉందని, గదుల్లో ఫ్యాన్లు తిరగడం లేదని, విద్యుత్ దీపాలు వెలగడం లేదని, దోమలతో ఇబ్బంది పడుతున్నామని ఆయన దృష్టికి తెచ్చారు. దుస్తులు ఉతుక్కోవడానికి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీడీఓ.. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ వచ్చినప్పుడు వార్డెన్ అందుబాటులో లేరు. వాచ్‌మెన్ ఉన్నారు.

ఘనంగా పోచమ్మకు బోనాలు



ఒగ్గు కళాకారుల నృత్యంతో బోనాల ఊరేగింపు

మంచాల: మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బోనాల పండుగ గురువారం ఘనంగా జరిగింది. ఊర పోచమ్మతో పాటు వివిధ గ్రామ దేవతలకు నైవేద్యంగా భక్తులు బోనాలు సమర్పించారు. బోనాల ఊరేగింపుగా సందర్భంగా ఒగ్గు కళాకారుల డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

ఇరుకు దారి.. విస్తరణకు మోక్షం

రాందాస్‌పల్లి రోడ్డు పనులు షురూ

- 12 కిలో మీటర్లు.. 18 ఫీట్ల వెడల్పు
- పీడబ్ల్యూ రహదారికి రూ.10.50 కోట్లు మంజూరు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇరుకైన ఆదిబట్ల మున్సిపాలిటీ ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. దీంతో ఇంత కాలం అధ్వాన రోడ్డుతో ఇబ్బంది పడిన ప్రజల కష్టాలు తీరనున్నాయి. రోడ్ల నిర్మాణం, విస్తరణకు పంచాయతీరాజ్ శాఖ నిధులు మంజూరు చేయడంతో రోడ్ల అభివృద్ధికి మార్గం సుగమం అయింది.

ఐదు నెలల తరువాత

ఆదిబట్ల మున్సిపాలిటీ నాగార్జునసాగర్ రహదారి నుంచి చింతపల్లిగూడ, మల్శెట్టిగూడ, రాందాస్‌పల్లి మీదుగా బ్రాహ్మణపల్లి పీడబ్ల్యూ రోడ్డు విస్తరణకు ఫిబ్రవరి 22, 2025న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శిలాఫలకం వేశారు. ఐదు నెల అనంతరం సాంకేతిక అనుమతులు రావడంతో పాటు.. పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.10.50 కోట్లు మంజూరు అయ్యాయి. రెండు రోజులుగా జేసీబీ సహాయంతో విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. మొత్తం 12 కిలో మీటర్ల మేర పనులు పూర్తి చేయాల్సి ఉంది. చింతపల్లిగూడ, మల్శెట్టిగూడ, రాందాస్‌పల్లి మీదుగా బ్రాహ్మణపల్లి పీడబ్ల్యూ రోడ్డు వరకు 5.5 మీటర్లు, 18 ఫీట్ల రోడ్డును పూర్తి చేయాల్సి ఉంది.



కొనసాగుతున్న చింతపల్లిగూడ- బ్రాహ్మణపల్లి పీడబ్ల్యూ రోడ్డు విస్తరణ పనులు

తీరనున్న తిప్పలు

ఆదిబట్ల మున్సిపాలిటీ చింతపల్లిగూడ, మల్శెట్టిగూడ, రాందాస్‌పల్లి ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా ఉండేది. గ్రామంగా ఉన్నప్పుడు వేసిన రోడ్డు కావడం, మున్సిపాలిటీ ఏర్పాటు అయినప్పటికీ.. దారిని ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బంది మారింది. ప్రస్తుతం విస్తరణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో ఇక ప్రయాణం సులభతరం కానుంది. ఏడాదిలోగా పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం.

కష్టాలు తీరుతాయి



గ్రామంగా ఉన్నప్పుడు నిర్మించిన రోడ్డు అది. మున్సిపాలిటీ ఏర్పాటు చేసినప్పటికీ.. రోడ్డు విస్తరణకు నోచుకోలేదు. దీంతో ప్రాంత ప్రజలు ఇబ్బంది పడ్డారు. పలు ప్రమాదాలు జరిగాయి. ప్రస్తుతం రహదారి పనులు మొదలయ్యాయి. రవాణా కష్టాలు తీరనున్నాయి.

– ఉక్కుల అశోక్, చింతపల్లిగూడ

అభివృద్ధే లక్ష్యం



అభివృద్ధి అంటే అద్దాల మేడలు కాదు. ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించాలి. అందుకోసం కృషి చేస్తాను. ప్రస్తుతం రోడ్డు విస్తరణకు రూ.10.50 కోట్లు కేటాయించాము. నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు వేయాలి. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి, రోడ్డును వినియోగంలోకి తెచ్చేలా చూడాలి.

-మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం

రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వండి



ఎమ్మెల్యే మల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఎమ్మెల్యే మల్‌రెడ్డికి గ్రామస్తుల వినతి

మంచాల: రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంచాల గ్రామస్తులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. గురువారం నగరంలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచాల మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయం నుంచి కాగజ్‌ఘట్, ఆగాపల్లి గ్రామాలకు వెళ్లేందుకు డొంక దారి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఆ మార్గం అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నీళ్ల కృష్ణ, శంకరయ్య, శ్రీశైలం, మల్లయ్య, యాదయ్య, పాండయ్య, నర్సింహ, జంగయ్య, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగం గౌడ్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

తుర్కయంజాల్: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆయన తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో గురువారం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్. భాస్కర్ చారి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు మంగమ్మ, నాయకులు ధన్‌రాజ్ గౌడ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ చేయాలి



పీఏసీఎస్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

పీఏసీఎస్ ఎదుట బీజేపీ ధర్నా

ఆమనగల్లు: యూరియా నిల్వలు ఉన్నా రైతులకు ఎందుకు పంపిణీ చేయడం లేదని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. అన్నదాతల అవసరం మేరకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. పీఏసీఎస్ గోదాంలో యూరియా నిల్వలు ఉన్నా.. నిర్వాహకులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ రైతులు గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) ఎదుట ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ శ్రేణులు మద్దతు తెలిపారు. నిరసన నేపథ్యంలో పీఏసీఎస్ సిబ్బంది.. రైతులకు యూరియా పంపిణీ చేసింది. దీంతో ఆందోళన సద్దుమణిగింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాండు, నీలకంఠం పాండు, పద్మ అనిల్, వినయ్, శివ, రాజు, సురేశ్, రైతులు రామసామి, మంజుల, నర్సింహ, చందు నాయక్, జంగయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థులకు అండగా 'బీఆర్ఆర్'

ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం: పేద ప్రజలకు, విద్యార్థులకు సేవ చేయడమే బీఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్, సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు రూ.4 లక్షలు విలువ చేసే గ్రీన్ బోర్డులను ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా పట్నం ఉన్నత పాఠశాలలో గురువారం రాంరెడ్డిని ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ.. టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలను అందజేశామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయుడు పాగాకు సురేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అధికశాతం పేద విద్యార్థులే విద్యనభ్యసిస్తుంటారని, అలాంటి వారి విద్యాభ్యాసం కోసం అండగా నిలుస్తున్న రాంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



దాత రాంరెడ్డిని సన్మానిస్తున్న హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు

ఆదిబట్లను క్లీన్ సిటీగా మార్చుకుందాం

- కమిషనర్ బాలకృష్ణ
- డంపింగ్ యార్డులో చెత్తను వేరు చేసే యంత్రం ప్రారంభం



డంపింగ్ యార్డులో సెగ్రిగేషన్ మిషన్ ప్రారంభిస్తున్న కమిషనర్ తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీని క్లీన్ సిటీగా మార్చుకుందామని, అందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.బాలకృష్ణ అన్నారు. కొంగరకలాన్ డంపింగ్‌యార్డులో తడి, పొడి చెత్తను వేరు చేసేందుకు రూ.కోటితో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ మిషన్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో మున్సిపాలిటీ దూసుకుపోతుందన్నారు. ప్రతి రోజు టన్నుకంటే ఎక్కువ చెత్తను తరలిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను కలిపి వేస్తున్నారని, అలా కాకుండా వేరుగా ఇవ్వడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. డంపింగ్‌యార్డులో సాంకేతిక సమస్యలు ఉండటం వలన ఇప్పటి వరకు సెగ్రిగేషన్ మిషన్ అందుబాటులోకి తీసుకురాలేదని పేర్కొన్నారు. ఇప్పటి నుంచి తడి, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తను ఎరువుగా, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయనున్నామని వివరించారు. దీని ద్వారా మున్సిపాలిటీకి అదనపు ఆదాయం సమకూరుతుందని వెల్లడించారు. ఇందుకు ప్రజల సహకారం అవసరమని.. తడి, పొడి చెత్తను వేరువేరుగా వేయాలని కోరారు. యార్డుకు తరలించే విధంగా మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డీఈ స్వర్ణకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, సిబ్బంది రాజశేఖర్, రమేష్, మల్లారెడ్డి, యాదగిరి, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంకు సన్మానం

కడ్తాల్: ఐకేపీ ఏపీఎంగా పనిచేస్తున్న రాజేశ్వరి నల్లగొండ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవనంలో ఆమెను మహిళా సంఘాల ప్రతినిధులు, సీసీలు, వీఓఏలు, ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. రాజేశ్వరి సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, అతివల ఆర్థికాభివృద్ధి, ప్రగతి కోసం అహర్నిషలు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, కెనరా బ్యాంకు మేనేజర్ విజయ్‌కుమార్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కుమార్తె, వీఓఏలు వనిత, శోభ, మహిళా సంఘాల సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



రాజేశ్వరిని సన్మానిస్తున్న అధికారులు తదితరులు

రోడ్డు పనులు పూర్తి చేయండి

కడ్తాల్: మండల పరిధి మక్తమాధారం గ్రామం నుంచి నేదునూర్ వరకు 2.8 కిలో మీటర్ల బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రోడ్డు పనులకు భూమి పూజ చేసి ఐదు నెలలు కావొస్తుందని, ఇప్పటికీ 5 శాతం పనులు జరగలేదన్నారు. అధ్వాన రోడ్డుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆర్టీసీ బస్సులు కూడా రావడం లేదని పేర్కొన్నారు. వెంటనే రహదారి పనులను పూర్తి చేయాలని కోరారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



విశ్రాంత ఉద్యోగులను సన్మానించిన పీసీసీ సభ్యుడు నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ.. ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ సిబ్బంది చేస్తున్న సేవలు మరువలేనివని పీసీసీ సభ్యుడు, మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఓరుగంటి శ్రీనివాస్‌గౌడ్, ఈదులకంటి జంగయ్యగౌడ్‌ల ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గురువారం ఇరువురిని ఘనంగా సన్మానించారు. వారి సేవలను గుర్తుకు చేసుకున్నారు. శేష జీవితం ఆనందంగా గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు, ఉద్యోగులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



చెక్కు అందజేస్తున్న దాత

ఆమనగల్లు: ఆలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహాయం అందజేస్తుందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం కుందారం తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రూ.1 లక్ష విరాళం అందజేసి మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతున్నామని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యాలుగా సహకారం అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గన్యానాయక్, మాజీ సర్పంచ్‌లు సవేందర్, లోక్యానాయక్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మోతీలాల్, బక్యానాయక్, లోకేశ్, సోమ్లు, శంకర్, నవీన్, సురేశ్, ప్రవీన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జనహిత పాదయాత్రకు కాంగ్రెస్ శ్రేణులు

యాచారం: వికారాబాద్ జిల్లా పరిగిలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించిన జనహిత పాదయాత్రకు మండలం నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి, పార్టీ నేత, బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు యాత్రలో పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత

ఆమనగల్లు: సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. అర్హులందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధి జంగారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను గురువారం ఆయన.. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో 3500 ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దని, విడతల వారీగా అందరికీ ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖాదర్‌ఖాద్రి, కృష్ణ, శ్రీనునాయక్, చంద్రయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నాయకులు

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

- ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిశ్రీ
- నేటి నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు

మహేశ్వరం: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిశ్రీ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 1 నుంచి 7వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో తల్లులు, బాలింతలు, గర్భిణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహేశ్వరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 234 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. తల్లిపాల గురించి తల్లులు, బాలింతలు, గర్భిణులకు సదస్సులు, శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు.

కార్యక్రమాలు ఇలా..

1వ తేదీ శుక్రవారం గృహ సందర్శనాలు. దీనిలో భాగంగా మూడో త్రైమాసిక గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తారు. 0-24 నెలలు సామ్, మామ్ పిల్లల గృహాలను సందర్శించి తల్లిపాలు అనుబంధ ఆహారం గురించి వివరిస్తారు. 2న గ్రామ, వార్డు స్థాయిలో తల్లిపాల గురించి అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. 4న అన్నప్రాసనపై అవగాహన సదస్సులు. పూర్తి దృష్టి ద్వారా ఆరు నెలల లోపు బిడ్డలకు సరైన సమయంలో అనుబంధ ఆహారం మొదలుపెట్టడం. 5,6న 0-24 నెలల పిల్లలు ఉన్న ఇళ్లను సందర్శిస్తారు. తల్లులకు తల్లిపాలు, బంధం, ఫీడింగ్, ఫ్రిక్వెన్సీపై కౌన్సెలింగ్ ఇస్తారు. 7న తల్లిపాల వారోత్సవాల గురించి స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తారు. డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు పిల్లల ఆరోగ్యం, తల్లిపాలు, మహిళల సంక్షేమం గురించి వివరిస్తారని, ప్రతి ఒక్కరూ పాల్గొని సహకరించాలని ఆమె కోరారు.

రిజర్వేషన్ల అమలులో సర్కారు విఫలం

బీజేపీ ఓబీసీ మోర్చా

అబ్దుల్లాపూర్‌మెట్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు జంగమయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి అంజయ్య ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, నాయకుడు పాపయ్యగౌడ్, మండల అధ్యక్షుడు సాయికిరణ్‌గౌడ్‌లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 బూటకపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, 18 నెలల కావస్తున్నా మాట నిలుపుకోకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికే ఇష్టం లేదని, ఆ నిందను కేంద్ర ప్రభుత్వంపై మోపడానికి కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కామారెడ్డిసభలో ప్రకటించిన విధంగా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2వ తేదీన ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించనున్నామన్నారు. ధర్నాలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా నాయకులు

లంబాడీలను పట్టించుకోని ప్రభుత్వం



కడ్తాల్: పోలీసుల అదుపులో గిరిజన నాయకులు

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: కాంగ్రెస్ పాలనలో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆరోపించారు. కేబినెట్‌లో గిరిజనులకు స్థానం కల్పించడం లేదన్నారు. లంబాడాలకు అన్యాయం జరుగుతోందంటూ లంబాడ విద్యార్థి సంఘాలు గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో.. గురువారం ఉదయం దశరథ్ నాయక్‌తో పాటు, సేవ్యానాయక్, హరిచంద్‌నాయక్, పాండునాయక్, శ్రీనునాయక్, మోతీలాల్, చందర్, కిషన్, బిక్కునాయక్, కిషన్‌లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ, మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో లంబాడీల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక హామీల అమలులో విఫలమయిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగా కొనసాగితే.. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మాడ్గుల: మంత్రివర్గ విస్తరణలో గిరిజనులకు స్థానం కల్పించాలంటూ లంబాడ హక్కుల పోరాట సమితి గాంధీ భవన్‌కు ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ముట్టడికి వెళ్లకుండా స్థానిక గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు విజయ్ మాట్లాడుతూ.. అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరన్నారు. గిరిజనులకు మంత్రి పదవి కేటాయించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎస్‌ను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్



సీఎస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ఆమనగల్లు: ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు గురువారం నగరంలోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫుడ్ కమిషన్ ప్రగతి గురించి వివరించారు. సీఎస్‌ను కలిసి వారిలో గోలితో పాటు సభ్యులు ఆనంద్, గోవర్ధన్, జ్యోతి ఉన్నారు.

రేషన్ కార్డుల అందజేత



రేషన్‌కార్డు అందజేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్ అన్నారు. గురువారం యూత్ మండల అధ్యక్షుడు బోసురవి ఆధ్వర్యంలో పలువురు అర్హులకు ఆయన రేషన్ కార్డులు అందజేశారు. అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దని, నూతన కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్‌బాబా, పట్టణ అధ్యక్షుడు భానుకిరణ్, నాయకులు శ్రీకాంత్, రమేశ్, రామకృష్ణ, సందీప్, శివ, మహేశ్, నర్సింహ, శ్రీను తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



చిన్నారులకు బెల్టులు పంపిణీ చేస్తున్న దాత

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం మాజీ సర్పంచ్ మాద్గుల పెంటమ్మ టై, బెల్టులు పంపిణీ చేశారు. ఇకమీదట చిన్నారులకు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహేందర్, నాయకులు యాదయ్య, శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సార్.. 'మా సమస్యలు పరిష్కరించండి'



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ బాల శంకర్

మంచాల: సార్ మా సమస్యలు పరిష్కరించండి అని ఆరుట్ల ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఎంపీడీఓ బాలశంకర్‌ను కోరారు. గురువారం ఎంపీడీఓ వసతిగృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు తాగు నీటి సమస్య ఉందని, గదుల్లో ఫ్యాన్లు తిరగడం లేదని, విద్యుత్ దీపాలు వెలగడం లేదని, దోమలతో ఇబ్బంది పడుతున్నామని ఆయన దృష్టికి తెచ్చారు. దుస్తులు ఉతుక్కోవడానికి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీడీఓ.. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ వచ్చినప్పుడు వార్డెన్ అందుబాటులో లేరు. వాచ్‌మెన్ ఉన్నారు.

ఘనంగా పోచమ్మకు బోనాలు



ఒగ్గు కళాకారుల నృత్యంతో బోనాల ఊరేగింపు

మంచాల: మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బోనాల పండుగ గురువారం ఘనంగా జరిగింది. ఊర పోచమ్మతో పాటు వివిధ గ్రామ దేవతలకు నైవేద్యంగా భక్తులు బోనాలు సమర్పించారు. బోనాల ఊరేగింపుగా సందర్భంగా ఒగ్గు కళాకారుల డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

ఇరుకు దారి.. విస్తరణకు మోక్షం

రాందాస్‌పల్లి రోడ్డు పనులు షురూ

- 12 కిలో మీటర్లు.. 18 ఫీట్ల వెడల్పు
- పీడబ్ల్యూ రహదారికి రూ.10.50 కోట్లు మంజూరు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇరుకైన ఆదిబట్ల మున్సిపాలిటీ ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. దీంతో ఇంత కాలం అధ్వాన రోడ్డుతో ఇబ్బంది పడిన ప్రజల కష్టాలు తీరనున్నాయి. రోడ్ల నిర్మాణం, విస్తరణకు పంచాయతీరాజ్ శాఖ నిధులు మంజూరు చేయడంతో రోడ్ల అభివృద్ధికి మార్గం సుగమం అయింది.

ఐదు నెలల తరువాత

ఆదిబట్ల మున్సిపాలిటీ నాగార్జునసాగర్ రహదారి నుంచి చింతపల్లిగూడ, మల్శెట్టిగూడ, రాందాస్‌పల్లి మీదుగా బ్రాహ్మణపల్లి పీడబ్ల్యూ రోడ్డు విస్తరణకు ఫిబ్రవరి 22, 2025న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శిలాఫలకం వేశారు. ఐదు నెల అనంతరం సాంకేతిక అనుమతులు రావడంతో పాటు.. పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.10.50 కోట్లు మంజూరు అయ్యాయి. రెండు రోజులుగా జేసీబీ సహాయంతో విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. మొత్తం 12 కిలో మీటర్ల మేర పనులు పూర్తి చేయాల్సి ఉంది. చింతపల్లిగూడ, మల్శెట్టిగూడ, రాందాస్‌పల్లి మీదుగా బ్రాహ్మణపల్లి పీడబ్ల్యూ రోడ్డు వరకు 5.5 మీటర్లు, 18 ఫీట్ల రోడ్డును పూర్తి చేయాల్సి ఉంది.



కొనసాగుతున్న చింతపల్లిగూడ- బ్రాహ్మణపల్లి పీడబ్ల్యూ రోడ్డు విస్తరణ పనులు

తీరనున్న తిప్పలు

ఆదిబట్ల మున్సిపాలిటీ చింతపల్లిగూడ, మల్శెట్టిగూడ, రాందాస్‌పల్లి ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా ఉండేది. గ్రామంగా ఉన్నప్పుడు వేసిన రోడ్డు కావడం, మున్సిపాలిటీ ఏర్పాటు అయినప్పటికీ.. దారిని ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బంది మారింది. ప్రస్తుతం విస్తరణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో ఇక ప్రయాణం సులభతరం కానుంది. ఏడాదిలోగా పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం.

కష్టాలు తీరుతాయి



గ్రామంగా ఉన్నప్పుడు నిర్మించిన రోడ్డు అది. మున్సిపాలిటీ ఏర్పాటు చేసినప్పటికీ.. రోడ్డు విస్తరణకు నోచుకోలేదు. దీంతో ప్రాంత ప్రజలు ఇబ్బంది పడ్డారు. పలు ప్రమాదాలు జరిగాయి. ప్రస్తుతం రహదారి పనులు మొదలయ్యాయి. రవాణా కష్టాలు తీరనున్నాయి.

– ఉక్కుల అశోక్, చింతపల్లిగూడ

అభివృద్ధే లక్ష్యం



అభివృద్ధి అంటే అద్దాల మేడలు కాదు. ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించాలి. అందుకోసం కృషి చేస్తాను. ప్రస్తుతం రోడ్డు విస్తరణకు రూ.10.50 కోట్లు కేటాయించాము. నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు వేయాలి. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి, రోడ్డును వినియోగంలోకి తెచ్చేలా చూడాలి.

-మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం

రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వండి



ఎమ్మెల్యే మల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఎమ్మెల్యే మల్‌రెడ్డికి గ్రామస్తుల వినతి

మంచాల: రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంచాల గ్రామస్తులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. గురువారం నగరంలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచాల మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయం నుంచి కాగజ్‌ఘట్, ఆగాపల్లి గ్రామాలకు వెళ్లేందుకు డొంక దారి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఆ మార్గం అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నీళ్ల కృష్ణ, శంకరయ్య, శ్రీశైలం, మల్లయ్య, యాదయ్య, పాండయ్య, నర్సింహ, జంగయ్య, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగం గౌడ్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

తుర్కయంజాల్: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆయన తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో గురువారం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్. భాస్కర్ చారి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు మంగమ్మ, నాయకులు ధన్‌రాజ్ గౌడ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ చేయాలి



పీఏసీఎస్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

పీఏసీఎస్ ఎదుట బీజేపీ ధర్నా

ఆమనగల్లు: యూరియా నిల్వలు ఉన్నా రైతులకు ఎందుకు పంపిణీ చేయడం లేదని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. అన్నదాతల అవసరం మేరకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. పీఏసీఎస్ గోదాంలో యూరియా నిల్వలు ఉన్నా.. నిర్వాహకులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ రైతులు గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) ఎదుట ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ శ్రేణులు మద్దతు తెలిపారు. నిరసన నేపథ్యంలో పీఏసీఎస్ సిబ్బంది.. రైతులకు యూరియా పంపిణీ చేసింది. దీంతో ఆందోళన సద్దుమణిగింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాండు, నీలకంఠం పాండు, పద్మ అనిల్, వినయ్, శివ, రాజు, సురేశ్, రైతులు రామసామి, మంజుల, నర్సింహ, చందు నాయక్, జంగయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయండి

కడ్తాల్: మండల పరిధి మక్తమాధారం గ్రామం నుంచి నేదునూర్ వరకు 2.8 కిలో మీటర్ల బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రోడ్డు పనులకు భూమి పూజ చేసి ఐదు నెలలు కావొస్తుందని, ఇప్పటికీ 5 శాతం పనులు జరగలేదన్నారు. అధ్వాన రోడ్డుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆర్టీసీ బస్సులు కూడా రావడం లేదని పేర్కొన్నారు. వెంటనే రహదారి పనులను పూర్తి చేయాలని కోరారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



విశ్రాంత ఉద్యోగులను సన్మానించిన పీసీసీ సభ్యుడు నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ.. ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ సిబ్బంది చేస్తున్న సేవలు మరువలేనివని పీసీసీ సభ్యుడు, మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఓరుగంటి శ్రీనివాస్‌గౌడ్, ఈదులకంటి జంగయ్యగౌడ్‌ల ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గురువారం ఇరువురిని ఘనంగా సన్మానించారు. వారి సేవలను గుర్తుకు చేసుకున్నారు. శేష జీవితం ఆనందంగా గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు, ఉద్యోగులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత

ఆమనగల్లు: సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. అర్హులందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధి జంగారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను గురువారం ఆయన.. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో 3500 ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దని, విడతల వారీగా అందరికీ ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖాదర్‌ఖాద్రి, కృష్ణ, శ్రీనునాయక్, చంద్రయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నాయకులు

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

- ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిశ్రీ
- నేటి నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు

మహేశ్వరం: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిశ్రీ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 1 నుంచి 7వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో తల్లులు, బాలింతలు, గర్భిణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహేశ్వరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 234 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. తల్లిపాల గురించి తల్లులు, బాలింతలు, గర్భిణులకు సదస్సులు, శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు.

కార్యక్రమాలు ఇలా..

1వ తేదీ శుక్రవారం గృహ సందర్శనాలు. దీనిలో భాగంగా మూడో త్రైమాసిక గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తారు. 0–24 నెలలు సామ్, మామ్ పిల్లల గృహాలను సందర్శించి తల్లిపాలు అనుబంధ ఆహారం గురించి వివరిస్తారు. 2న గ్రామ, వార్డు స్థాయిలో తల్లిపాల గురించి అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. 4న అన్నప్రాసనపై అవగాహన సదస్సులు. పూర్తి దృష్టి ద్వారా ఆరు నెలల లోపు బిడ్డలకు సరైన సమయంలో అనుబంధ ఆహారం మొదలుపెట్టడం. 5,6న 0–24 నెలల పిల్లలు ఉన్న ఇళ్లను సందర్శిస్తారు. తల్లులకు తల్లిపాలు, బంధం, ఫీడింగ్, ఫ్రిక్వెన్సీపై కౌన్సెలింగ్ ఇస్తారు. 7న తల్లిపాల వారోత్సవాల గురించి స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తారు. డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు పిల్లల ఆరోగ్యం, తల్లిపాలు, మహిళల సంక్షేమం గురించి వివరిస్తారని, ప్రతి ఒక్కరూ పాల్గొని సహకరించాలని ఆమె కోరారు.

పేద విద్యార్థులకు అండగా 'బీఆర్ఆర్'

ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం: పేద ప్రజలకు, విద్యార్థులకు సేవ చేయడమే బీఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్, సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు రూ.4 లక్షలు విలువ చేసే గ్రీన్ బోర్డులను ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా పట్నం ఉన్నత పాఠశాలలో గురువారం రాంరెడ్డిని ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ.. టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలను అందజేశామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయుడు పాగాకు సురేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అధికశాతం పేద విద్యార్థులే విద్యనభ్యసిస్తుంటారని, అలాంటి వారి విద్యాభ్యాసం కోసం అండగా నిలుస్తున్న రాంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



దాత రాంరెడ్డిని సన్మానిస్తున్న హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు

ఆదిబట్లను క్లీన్ సిటీగా మార్చుకుందాం



డంపింగ్ యార్డులో సెగ్రిగేషన్ మిషన్ ప్రారంభిస్తున్న కమిషనర్ తదితరులు

- కమిషనర్ బాలకృష్ణ
- డంపింగ్ యార్డులో చెత్తను వేరు చేసే యంత్రం ప్రారంభం

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీని క్లీన్ సిటీగా మార్చుకుందామని, అందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.బాలకృష్ణ అన్నారు. కొంగరకలాన్ డంపింగ్‌యార్డులో తడి, పొడి చెత్తను వేరు చేసేందుకు రూ.కోటితో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ మిషన్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో మున్సిపాలిటీ దూసుకుపోతుందన్నారు. ప్రతి రోజు టన్నుకంటే ఎక్కువ చెత్తను తరలిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను కలిపి వేస్తున్నారని, అలా కాకుండా వేరుగా ఇవ్వడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. డంపింగ్‌యార్డులో సాంకేతిక సమస్యలు ఉండటం వలన ఇప్పటి వరకు సెగ్రిగేషన్ మిషన్ అందుబాటులోకి తీసుకురాలేదని పేర్కొన్నారు. ఇప్పటి నుంచి తడి, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తను ఎరువుగా, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయనున్నామని వివరించారు. దీని ద్వారా మున్సిపాలిటీకి అదనపు ఆదాయం సమకూరుతుందని వెల్లడించారు. ఇందుకు ప్రజల సహకారం అవసరమని.. తడి, పొడి చెత్తను వేరువేరుగా వేయాలని కోరారు. యార్డుకు తరలించే విధంగా మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డీఈ స్వర్ణకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, సిబ్బంది రాజశేఖర్, రమేష్, మల్లారెడ్డి, యాదగిరి, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



చెక్కు అందజేస్తున్న దాత

ఆమనగల్లు: ఆలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహాయం అందజేస్తుందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం కుందారం తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రూ.1 లక్ష విరాళం అందజేసి మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతున్నామని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యాలుగా సహకారం అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గన్యానాయక్, మాజీ సర్పంచ్‌లు సవేందర్, లోక్యానాయక్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మోతీలాల్, బక్యానాయక్, లోకేశ్, సోమ్లు, శంకర్, నవీన్, సురేశ్, ప్రవీన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జనహిత పాదయాత్రకు కాంగ్రెస్ శ్రేణులు

యాచారం: వికారాబాద్ జిల్లా పరిగిలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించిన జనహిత పాదయాత్రకు మండలం నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి, పార్టీ నేత, బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు యాత్రలో పాల్గొన్నారు.

రిజర్వేషన్ల అమలులో సర్కారు విఫలం

బీజేపీ ఓబీసీ మోర్చా

అబ్దుల్లాపూర్‌మెట్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు జంగమయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి అంజయ్య ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, నాయకుడు పాపయ్యగౌడ్, మండల అధ్యక్షుడు సాయికిరణ్‌గౌడ్‌లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 బూటకపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, 18 నెలల కావస్తున్నా మాట నిలుపుకోకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికే ఇష్టం లేదని, ఆ నిందను కేంద్ర ప్రభుత్వంపై మోపడానికి కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కామారెడ్డిసభలో ప్రకటించిన విధంగా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2వ తేదీన ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించనున్నామన్నారు. ధర్నాలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా నాయకులు

లంబాడీలను పట్టించుకోని ప్రభుత్వం



కడ్తాల్: పోలీసుల అదుపులో గిరిజన నాయకులు

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: కాంగ్రెస్ పాలనలో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆరోపించారు. కేబినెట్‌లో గిరిజనులకు స్థానం కల్పించడం లేదన్నారు. లంబాడాలకు అన్యాయం జరుగుతోందంటూ లంబాడ విద్యార్థి సంఘాలు గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో.. గురువారం ఉదయం దశరథ్ నాయక్‌తో పాటు, సేవ్యానాయక్, హరిచంద్‌నాయక్, పాండునాయక్, శ్రీనునాయక్, మోతీలాల్, చందర్, కిషన్, బిక్కునాయక్, కిషన్‌లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ, మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో లంబాడీల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక హామీల అమలులో విఫలమయిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగా కొనసాగితే.. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మాడ్గుల: మంత్రివర్గ విస్తరణలో గిరిజనులకు స్థానం కల్పించాలంటూ లంబాడ హక్కుల పోరాట సమితి గాంధీ భవన్‌కు ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ముట్టడికి వెళ్లకుండా స్థానిక గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు విజయ్ మాట్లాడుతూ.. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. గిరిజనులకు మంత్రి పదవి కేటాయించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంకు సన్మానం

కడ్తాల్: ఐకేపీ ఏపీఎంగా పనిచేస్తున్న రాజేశ్వరి నల్లగొండ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవనంలో ఆమెను మహిళా సంఘాల ప్రతినిధులు, సీసీలు, వీఓఏలు, ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. రాజేశ్వరి సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, అతివల ఆర్థికాభివృద్ధి, ప్రగతి కోసం అహర్నిషలు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, కెనరా బ్యాంకు మేనేజర్ విజయ్‌కుమార్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కుమార్తె, వీఓఏలు వనిత, శోభ, మహిళా సంఘాల సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



రాజేశ్వరిని సన్మానిస్తున్న అధికారులు తదితరులు